01ATP27_01ATP27.qxd 27-03-2023 PM 11:27 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 28 మార్చి 2023 పేజీలు : 04

మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా

ఆసరా చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి, హాజరైన మహిళా సంఘాల సభ్యులు

యాడికి, మార్చి 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణమండపంలో సోమవారం ఎంపిడిఒ వెంకటేష్, ఎంపిపి బొంబాయి ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాడికి మండలంలో 14 పంచాయతీలు వుండగా మొత్తం 796 డ్వాక్రా సంఘాలు వున్నాయని, 8019 మంది సంఘం సభ్యులు వున్నారని, మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం కింద 7 కోట్ల 41 లక్షల 87 వేల 817 రూపాయలు మంజూరు కాగా ఇందుకు సంబంధించి చెక్కును సంఘం సభ్యులకు అందచేశారు. మొదటి రెండు మూడు విడతల్లో వైఎస్ఆర్ ఆసరా 29 కోట్ల 67 లక్షల 49 వేల 668 రూపాయలు యాడికి మండలంలోని సంఘం సభ్యులు లబ్ది పొందినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పాలనలో భాగంగా వివిధ పథకాలు, ముఖ్యంగా మహిళలకు అనేక విధాలుగా ఆర్థిక స్వావలంబన అందిస్తున్నట్లు ప్రతి పైసా లబ్దిదారులకు చేరాలనేదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. దళారులు, మధ్యవర్తులు శ్రమ ఫలితాన్ని దోచుకోకూడదనే ఉద్దేశ్యంతో సచివాలయాలు, వాలంటీర్లు, తదితర మహోన్నతమైన వ్యవస్థను ఏర్పాటు చేసి దేశానికే ఆదర ్శంగా నిలిచారని బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాలరమేష్‌బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డిలు మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా మెగా చెక్కును శ్రీవెంకటేశ్వర మండల సమైక్య గ్రూప్‌కు అందచేశారు. త్వరలోనే మండలంలోని ఆయా సంఘం సభ్యులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోకే ఈ సొమ్మును జమచేయబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి హసీనాబేగం, చెన్నప్ప, సర్పంచు అనురాధ, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, ఎంపిటిసిలు నాగరాజున రామమోహన్, బొంబాయి వెంకటనాయుడు, తూట్రాళ్లపల్లి సర్పంచు సంజీవరాయుడు, తలారి నాగేష్, రషీద్, మోటుపల్లి రవికాంత్, రంగా మహేంద్ర, తిప్పారెడ్డిపల్లి రామాంజులరెడ్డి, చందన వెంకటరామిరెడ్డి, శివ, ఐకెపి ఎపిఎం చంద్రశేఖర్, మండలంలోని గ్రామసంఘం లీడర్లు, సిసిలు, ఆనిమేటర్లు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఇద్దరు కీలక నేతలకు అరెస్టు వారెంట్ జారీ

అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో

శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, హిందూపురం మాజీ ఎంపి నిమ్మల కిష్టప్పకు అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు తెలుస్తోంది. 2019లో ధర్మవరం ఎమ్మెల్యేకేతిరెడ్డివెంకటరామిరెడ్డిపై చేసి న వ్యాఖ్యలకు ఎమ్మెల్యేకేతిరెడ్డి పరువు నష్టం కేసు వేశారు. పరువునష్టంకేసులో వాయిదాలకుహాజరు కాకపోవడంతో విజయవాడ ప్రజా ప్రతినిధులను విచారణ చేసే కోర్టు అనంతపురం టూటౌన్ పిఎస్, గోరంట్ల పోలీస్‌స్టేషన్‌కు అరెస్టువారెంట్లను కోర్టురెఫెర్ చేసింది.

రసాభాసగా కౌన్సిల్ సమావేశం..!

- స్వపక్షంలో విపక్షంగా వ్యవహరించిన కార్పొరేటర్లు..?
- 'టౌన్‌ప్లానింగ్' టార్గెట్‌గా సభ్యులంతా ఏకం.!!
- కమిషనర్ విసిగిపోయి విచారణలో కౌన్సిల్ సభ్యుల తప్పులుంటే చర్యలకు సిఫారసు చేస్తానంటూ హెచ్చరిక
- సెంట్రల్ పార్కు పరిరక్షించాలంటూ ప్లకార్డుతో కార్పొరేటర్ నాగమణి బైఠాయింపు
- మేయర్ స్వయంగా ఆస్థానం నుంచి కిందికి వచ్చి బుజ్జగించి శాంతింపజేసిన వైనం
- నిబంధనలు ఉల్లంఘిస్తే బ్లాక్‌లీస్టులో పెట్టి చార్జిషీట్లు ఫైల్ చేస్తాం -కమిషనర్ రమణారెడ్డి
- రెండేళ్లలో నగరం ఎంతో అభివృద్ధి పథంలో పయనించింది -మేయర్ వసీం

అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త

రసాభాసగా కొనసాగిన కౌన్సిల్ సమావేశం.. ఒక ప్రతిపక్ష పార్టీ సభ్యుడు లేకపోయినా తామే ప్రతిపక్ష సభ్యులుగా వ్యవహరించిన పలువురు కార్పొరేటర్లు.. పాలన అధ్వాన్నంగా వుందంటూ.. సమస్యలు పరిష్కరం కాలేదంటూ పలువురు ధ్వజం.. ప్రధానంగా టౌన్‌ప్లానింగ్ విభాగాన్ని టార్గెట్ చేస్తూ సభ్యులందరూ ఏకమై ఒకానొకదశలో విభాగం అధికారంలందరినీ వెనక్కి పంపేయాలంటూ డిమాండ్.. కమిషనర్ విసిగిచెంది సమగ్ర విచారణ చేస్తామని ఆరోపణలు సభ్యులపై వచ్చినా చర్యలకు సిఫారసు చేస్తానంటూ హెచ్చరిక.. సెంట్రల్ పార్కు అన్యాక్రాంతం అవుతోందంటూ కార్పొరేటర్ నాగమణి ప్లకార్డు ప్రదర్శిస్తూ నేలపై బైఠాయింపు.. పూర్తిస్థాయి సమాధానం వచ్చేంతవరకు తాను కౌన్సిల్ కొనసాగనివ్వనంటూ హుకూం జారీ.. పలువురు కార్పొరేటర్లు మద్దతుతెలిపిన వైనం. విధిలేని పరిస్థితిలో మేయర్ స్వయంగా కిందికి దిగివచ్చి నాగమణిని బుజ్జగించిన వైనం... రెండేళ్లలో నగరం ఎంతో అభివృద్ధి పథంలో పయనించిందన్న మేయర్ వసీ.. నెలరోజుల్లో సెంట్రల్ పార్కు స్థలం పూర్తిస్థాయిలో నివేదిక అందజేస్తానంటూ టౌన్‌ప్లానింగ్ హామి. టౌన్‌ప్లానింగ్‌లో కార్పొరేటర్లు జోక్యం చేసుకోమని ప్రమాణం చేయండని మరో కొర్పొరేటర్ నిలదీత. మేయర్‌తో పాటు సభ్యులు ప్రమాణం చేయడం.. ఇలా ఎవరికి పడితే వాళ్లు తమదైన శైలిలో ఇష్టారాజ్యంగా సమస్యలపై నిలదీసిన కార్పొరేటర్లు.. భవిష్యత్‌లో ఆన్‌లైన్ విధానం వల్ల పారదర్శకంగా అభివృద్ధి పనులు సాగిస్తామని, ఎలాంటి అవినీతి ఆరోపణలకు తావివ్వకుండా చూస్తామని కమిషనర్ రమణారెడ్డి హామీ.. అనంతరం అజెండాలోని అంశాలను ఆమోదముద్ర వేస్తూ కౌన్సిల్ సమావేశం ముగిసిన వైనం నగరపాలక సంస్థలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, స్థానిక నగరపాలక సంస్థలోని కౌన్సిల్ సమావేశంలో నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్ గత రెండేళ్లలో నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు వంటివాటిని సభ్యులకు వివరించారు. అనంతరం కార్పొరేటర్ నాగమణి సెంట్రల్ పార్కు స్థలంను గుర్తించి అన్యాక్రాంతం కాకుండా స్వాధీనం చేసుకోవాలని ఇప్పటికే పలుమార్లు విన్నవించినా ఏళ్లు గడిచిపోతున్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని, స్థలం ఎంత గుర్తించారంటూ టౌన్‌ప్లానింగ్ అధికారులు చెప్పేంతవరకు తాను నిరసన వ్యక్తం చేస్తున్నానంటే నేలపై బైఠాయించి ప్లకార్డులను ప్రదర్శించింది. దీంతో డిప్యూటి మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డితో పాటు పలువురు కౌన్సిల్‌సభ్యులు సైతం ఆమెకు మద్దతు తెలిపారు. దీంతో టౌన్‌ప్లానింగ్ అధికారి శ్రీనివాసులు పూర్తిస్థాయిలో నెలరోజుల్లో నివేదిక వస్తుందని తెలియజేసినా ఫలితం లేకుండా పోయింది. టౌన్‌ప్లానింగ్ అధికారులందరూ అవినీతికి పాల్పడుతున్నారన్న ధోరణిలో మాట్లాడుతూ వారందరినీ వెనక్కి పంపాలను పలువురు సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో విసిగి చెందిన కమిషనర్ రమణారెడ్డి తాను సమగ్ర దర్యాప్తు చేస్తామని ఎక్కడైనా సభ్యులపై అవినీతి ఆరోపణలు వస్తే చర్యలకు సిఫారసు చేస్తానని హెచ్చరించారు. కార్పొరేటర్ బాలాంజినేయులు మాట్లాడుతూ టౌన్‌ప్లానింగ్‌లో కార్పొరేటర్లు ఎవరూ జోక్యం చేసుకోమని ప్రమాణం చేయాలని డిమాండ్ చేయడంతో ఒక్కసారిగా కౌన్సిల్ నిశ్శబ్ద స్థాయికి చేరుకుంది. కొద్దిసేపటికి మేయర్ వసీ తాము ప్రమాణం చేస్తున్నామనడంతో అందరూ ప్రమాణం చేశారు. డిప్యూటి మేయర్ కొగటం విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ టౌన్‌ప్లానింగ్‌లో గతంలో పనిచేసిన టిపిఒ వినయ్‌ప్రసాద్ కోట్లది రూపాయలు దండుకుపోయాడని, అదేవిధంగా ఇప్పటికీ అప్పట్లో పనిచేసిన టిపిఎస్ అలివేలమ్మ బదిలీపై వెళ్లినా నగరంలో వసూళ్లు చేస్తోందంటే ఎంతో అధ్వానంగా టౌన్‌ప్లానింగ్ విభాగం వుందో మనం అర్థం చేసుకోవచ్చని ధ్వజమెత్తాడు. కార్పొరేటర్ శేఖర్‌బాబు మాట్లాడుతూ తన డివిజనల్ 60 ఏళ్ల వృద్ధునికి 4 రోజుల క్రితం కుక్క కాటువేసిందని ఆయన బాధ వర్ణణాతీతమంటూ కుక్కలను పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. దీంతో పలువురు కార్పొరేటర్లు స్పందిస్తూ నగరంలో పలు ప్రాంతాల్లో కుక్కలు స్థైర విహారం చేస్తున్నాయని, అదేవిధంగా ఆవులు, పందులు బెడద వుందని తక్షణం చర్యలు తీసుకోవాలని కౌన్సిల్‌కు సూచించారు. దీంతో కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ టెండర్‌ను పిలిచామని, నిబంధనల ప్రకారం వీలైనంత త్వరలో వీటిపై చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అదేవిధంగా డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్థంగా వుందని, ప్రక్షాళన చేయాలని పలుమార్లు సూచించిన అధికారయంత్రాంగం పెడచెవిన బెడుతున్నారనడంతో పలువురు సభ్యులు ఆమెకు మద్దతు తెలియజేస్తూ వారి వారి ప్రాంతాల్లో పారిశుద్ధ్య అధ్వాన్న పరిస్థితులను తెలియజేసి నిరసన వ్యక్తం చేశారు. డిప్యూటి మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలో జియో, గ్యాస్, ఇతర సెల్‌ఫోన్ కంపెనీలు ప్రధాన రహదారులన్నింటి భ్రష్టు పట్టిస్తున్నారని, ప్రశ్నిస్తే నగరపాలక సంస్థ అనుమతి తీసుకుంటున్నామని చెపుతున్నారన్నారు. అదేవిధంగా కొందరు ఇళ్ల వద్ద యజమానులతో నష్టపరిహారం చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తున్నారని తక్షణం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కౌన్సిల్‌కు విజ్ఞప్తి చేశారు. పలువురు కార్పొరేటర్లు నిలబడి 8 నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు సినిమా తరహాలో శుభం పడుతూనే ఎవరిదారిన వారు లేచిపోతున్నారమని, నెలా, రెండు నెలలకు ఒకమారు సమావేశం ఏర్పాటు చేస్తే ఆయా సభ్యులు తమ పరిధిలోని సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవడానికి వీలుంటుందని, ప్రజలు తాము మేలు చేసినవారమౌతామని తెలియజేశారు. అనంతరం దాదాపు రూ.35 కోట్ల వ్యయంతో నగరంలో చేపట్టే మురికికాల్వలు, రోడ్లు ఇతరత్రా అభివృద్ధి పనులకు సంబంధించిన బడ్జెట్‌ను ఆమోదించడంతో ఇతరత్రా అంశాలను సభ అజెండాలోని అంశాలను అన్నింటినీ ఆమోదించింది. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ సతీష్‌చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, టౌన్‌ప్లానింగ్ ఏసిపిలు శ్రీనివాసులు, సువర్ణ, కార్యాలయ కార్యదర్శి సంగం శ్రీనివాసులు, ఆరోగ్య అధికారి గంగాధర్‌రెడ్డితో పాటు పలు విభాగాల అధికారులు, కార్పొరేటర్లు, కోఅప్షన్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ నాగమణిని బుజ్జగిస్తున్న మేయర్

రాక్షసపాలన పోవాలి - సైకిల్ రావాలి

- అశేష జనవాహిని మధ్య నారా లోకేష్ పాదయాత్ర
- గోరంట్లలో జనమే జనం
- వైఎస్ జగన్‌పై ఆరోపణలు సంధించిన నారా లోకేష్
- ఎమ్మెల్యే శంకర్‌నారాయణపై నిప్పులు చెరిగిన జిల్లా టిడిపి నేతలు

పాదయాత్రలో పాల్గొన్న పార్థసారథి, సవితమ్మ

గోరంట్ల, మార్చి 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా గోరంట్ల మండలంలోని రెడ్డిచెరువుకట్ట వద్ద విడిది కేంద్రం వద్ద ఉదయం అశేష జనం, తెలుగువేశం పార్టీ నియోజకవర్గం టిడిపి నాయకులు, శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారథి, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, హిందూపురం పార్లమెంట్ టిడిపి మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, జిల్లా నలుమూలల నుండి పలువురు టిడిపి ఎమ్మెల్యేలు, టిడిపి పార్టీ శ్రేణులు మరియు కార్యకర్తలు పాల్గొని పాదయాత్ర ప్రారంభించి రెడ్డిచెరువు కట్ట చలమయ్యగారిపల్లి జీనవాండ్లపల్లి వద్ద వరకు పాదయాత్ర కొనసాగిస్తూ తిప్పరాజుపల్లి వద్ద మధ్యాహ్నం భోజన విరామం తీసుకున్నారు. భోజన విరామం అనంతరం 3 గంటలకు అక్కడి నుండి గోరంట్ల పట్టణంలో ప్రారంభం కాగా పెద్ద పెద్ద గజమాలలతో గులాబీ పూల వర్షంతో పట్టణ ప్రజలు, నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప యాపిల్ గజమాలతో లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి పట్టణంలోని చౌడేశ్వరి టెంపుల్ వద్ద గజమాలతో మరియు బస్టాండ్ సర్కిల్‌లో గజమాలతో కేరింతలతో భారీ బహిరంగసభ వరకు అశేష జనవాహిని మధ్య లోకేష్ పాదయాత్ర కొనసాగింది. పాదయాత్ర మొదట ప్రారంభించినప్పటి నుండి లోకేష్ అశేష జనవాహిని మధ్య నుండి చిరునవ్వుతో ప్రజలను అభివాదం చేస్తూ వచ్చారు. గుమ్మయ్యగారిపల్లి వద్ద టిడిపి కార్యకర్త నారాయణస్వామి ఇంటి వద్ద భారీ బహిరంగసభలో తొలుత టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి జగన్ ప్రభుత్వ అరాచక పాలనపై తన సొంత పార్టీ ఎమ్మెల్యేలకు పెడుతున్న ఇబ్బందులను ఎమ్మెలే ్య శంకర్‌నారాయణ అతని తమ్ముళ్లు గోరంట్ల మండలంలో సొంత పార్టీ నాయకులపైనే కేసులు బనాయించి జైలుకు పంపించిన ఘనత శంకర్‌నారాయణదేనని అతని సోదరుడు నియోజకవర్గం పరిధిలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల నుండి ఒక్కొక్క లేఅవుట్‌కు సొమ్ము ముట్ట చెప్పండి లేఅవుట్ వేయడానికి వీలు లేకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం నారా లోకేష్ మాట్లాడుతూ పాదయాత్ర 700 మైలురాయి కూడా పూర్తి చేశామని పాదయాత్ర మొదలు పెట్టినప్పటి నుండి జగన్ ప్రభుత్వం ఎంత ఇబ్బందులు పెట్టి మైకులు స్టూళ్లు లాక్కున్నా యువగళం పాదయాత్ర ఆగదని, ఈ పాదయాత్ర దెబ్బకు తాడేపల్లి ఇళ్లు దద్దరిల ్లందని ఇది పాదయాత్ర కాదు ఇక నుండి దండయాత్ర అని గతంలో జరిగిన ఎన్నికలను బట్టి చూస్తే జగన్ ప్రభుత్వానికి పతనం మొదలైందని రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్న జగన్‌రెడ్డి పాలనకు బలం తగ్గిపోయిందని, తమ పార్టీ ఎమ్మెల్యేలు జగన్ పాలనకు విసుక్కుంటున్నారని, జగన్‌రెడ్డి బటన్ నొక్కినప్పుడూ రెండు బటన్లు నొక్కుతాడని పైన బటన్ నొక్కితే పది రూపాయలు ప్రజలకు అందితే బల్ల కింద బటన్ నొక్కితే అదే ప్రజల నుండి వంద రూపాయలు లాక్కుంటున్నాడని, జగన్ ప్రభుత్వ పాలనలో తిరుమలలో గంజాయి దొరికే పరిస్థితి ఏర్పడిందని, పండించిన పంటలకు గిట్టుబాటు లేకున్నా గంజాయిలోను అప్పుల్లోను ఆంధ్రప్రదేశ్ నెంబర్-1 స్థానంలో వుందని, జగనన్న కానీలల్లో అవినీతి ఎక్కువైందని, నిత్యావసరసరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని చివరికి క్వాటర్ బాటిల్ ధర కూడా పెంచేశాడని, ఇలాంటి జగన్ అవినీతి ప్రభుత్వ పాలనకు భరతం పట్టాలనే పాదయాత్ర మొదలు పెట్టానని ఇక జగన్ పని అయిపోయిందని, జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లోనే వీరి పతనం మొదలైందని బహిరంగసభలో లోకేష్ ప్రసంగం ఆద్యంతం జగన్‌పై వ్యంగ్యంగా విరుచుకుపడుతూ మనకు మన పార్టీ నాయకులకు జగన్ సంబంధించిన ఎమ్మెల్యేలు పెట్టిన ఇబ్బందులను వడ్డీతో చెల్లించే సమయం ఆసన్నమైందని ఎవరిని విడిచి పెట్టే పరిస్థితి లేదంటూ గట్టిగా హెచ్చరించారు. ఈ కార క్రమంలో పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బహిరంగసభకు హాజరైన జనం

అభివృద్ధిపనుల్లో పురోగతి చూపించండి - కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో పురోగతి చూపించాలని వేగంగా పనులు చేపట్టి అభివృద్ధిలో జిల్లాను పరుగులు పెట్టించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవనాల నిర్మాణం, హౌసింగ్, మనబడి నాడు-నేడు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, గడపగడపకు మన ప్రభుత్వం తదితర అంశాలపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులపై ప్రతి సోమ, మంగళవారాల్లో సమీక్ష నిర్వహించుకోవాలన్నారు. పంచాయతీ రాజ్ క్రింద ఉపాధి హామీలో చేపట్టిన గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలన్నారు. 57 గ్రామ సచివాలయాలు, 50రైతుభరోసా కేంద్రాలు,42 వైఎస్ఆర్ హెల్త్‌క్లీనిక్ భవనాలు పూర్తయ్యే దశలో ఉన్నాయని పిఆర్ డిఇలు ఆయా భవన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. అయినప్పటికీ 74 నిర్మాణాలు ఇంకా మొదలు కాలేదని, వెంటనే పనులు మొదలుపెట్టాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంకు సంబంధించి జిల్లాలో 1382 పనులకు గాను 1227 పనులు మంజూరు కాగా, 1099 పనులకు గ్రౌండింగ్ చేయగా, మిగిలిన 128 పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మనబడి నాడు-నేడు క్రింద పాఠశాలల్లో చేపట్టిన పనుల్లో 334 ప్రజలకు సంబంధించి ఫోటో క్యాప్చర్స్ చేయలేదని, త్వరితగతిన ఫోటో క్యాప్చర్స్ చేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న చిన్న పిల్లలు, గర్భవతుల ఆధార్ అప్‌డేషన్ పూర్తి చేయాలని, వారికి సంబంధించిన డేటా జిల్లాలో 75 ఆధార్ స్పెషల్ క్యాంపులను మంగళ, బుధవారాల్లో నిర్వహించడం జరుగుతుందని, వాలంటీర్లకు అవగాహన కల్పించి వారి ద్వారా ఆధార్ అప్‌డేషన్ పూర్తి స్థాయిలో చేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై ఎంపిడిఓలు హిందూపురం అర్బన్, కదిరి అర్బన్, మడకశిర అర్బన్, అమడగూరు, గోరంట్ల, పలు మండలాలు వెనుకబడి ఉన్నాయన్నారు. వాటిపై మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాల న్నారు. తల్లి దండ్రులను పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు వస్తే 2007 యాప్ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓలకు సూచించారు. ఈ నెల 29వ తేదిన ఐరిష్ ద్వారా ఆధార్ సెంటర్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయుచున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, డ్వామా పిడి రామాంజినేయులు, పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిసిఓ కృష్ణానాయక్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

అంగన్‌వాడీ పోస్టుల నోటిఫికేషన్ కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి

అంగన్‌వాడీ పోస్టు నోటిఫికేషన్ కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్తలు, మరియు సహాయకుల ఎంపిక తదితర పోస్టుల నియామకాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు, మినీ వర్కర్ల పోస్టులను గుర్తించాలన్నారు. ఖాళీ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఇందులో ఎలాంటి ఆలస్యం చేయరాదన్నారు. మంగళవారం సాయంత్రంలోపు నోటిఫికేషన్‌కు సంబంధించిన ఫైల్‌ను తమకు అందజేయాలని ఐసిడిఎస్ ఆర్‌జెడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిధిలోని సిడిపిఓలు పెనుకొండ, కదిరి పడమర, కదిరి తూర్పు, ధర్మవరం, వారి పరిధిలోని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల ప్రమోషన్లు, అంగన్‌వాడీ సిబ్బంది ట్రాన్స్‌ఫర్లు, అంగన్‌వాడీ కేంద్రాల మార్పు తదితర అంశాలపై సమీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఐసిడిఎస్ ఆర్‌జెడి పద్మజ, పిడి లక్ష్మికుమారి, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, తిప్పేనాయక్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతా తానై...యువగళంలో 'పల్లె' వెలుగై....

- వ్యూహాత్మక కసరత్తుతో ప్రత్యేకత చాటుకున్న వైనం

నారాలోకేష్ పాదయాత్రకు అసంఖ్యాకంగా తరలివచ్చిన తెదేపా శ్రేణులు దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 27, ప్రభాతవార్త ప్రతినిధి:

పుట్టపర్తి నియోజకవర్గంలోకి అపూర్వ ఘన స్వాగతంపలికినప్పటి నుండి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పల్లె రఘునాథ్ రెడ్డి అంతా తానై వ్యవహరిస్తూ పాదయాత్ర అశేష జనవాహిని నడుమ విజయవంతం కావడంలో సఫలీకృతలయ్యారు. నియోజకవర్గంలో లోకేష్ అడుగిడుగున క్షణం నుండి వీడ్కోలు పలికే వరకు అనుక్షణం పాదయాత్రలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యక్షంగా పర్యవేక్షణ సాగించారు. నియోజకవర్గంలో మూడు రోజుల పాటు సాగిన పాదయాత్రలో అసంఖ్యాక జనసమూహాన్ని సమకూర్చి లోకేష్ పాదయాత్రను జనసంద్రంగా మార్చి పార్టీ వర్గాల్లో నూతనోత్సాహాన్ని నింపారు. వ్యూహాత్మకంగా వారం రోజులుగా కసరత్తులు చేసి ఎంతో కష్టపడిన పల్లె రఘునాథ్ రెడ్డి యువగళం పాదయాత్ర దిగ్విజయం చేయడంలో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఓబుళదేవర చెరువు సమీపంలో 26న జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పుట్టపర్తి ఎమ్మెల్యేనా? హైదరాబాద్ ఎమ్మెల్యేనా? అని ప్రశ్నిస్తూ మీ పల్లె రఘునాథ్ రెడ్డి ఎల్లవేళలా జనం మధ్య ఉంటారని వ్యాఖ్యానించారు.

రాబోయే ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి అత్యధిక మొజారిటీ రావాలని కోరుతూ పల్లె రఘునాథ్ రెడ్డి చెయ్యి పట్టుకొని పైకెత్తారు. ఈ సన్నివేశాన్ని సూక్ష్మంగా పరిశీలిస్తే నారాలోకేష్ పరోక్షంగా ఈ నియోజకవర్గ అభ్యర్థి పల్లె రఘునాథ్ రెడ్డినే, మీరు ఈయనను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించినట్లు అవగతమౌతున్నది. ఈ సన్నివేశం చూసిన పలువురు నేతలు, పల్లె అభిమానుల్లో ఉత్సాహం ఉరకలేస్తున్నది. సౌమ్యుడు, సహనశీలి, విద్యావేత్త అయినటువంటి పల్లె రఘునాథ్ రెడ్డి ఈ ఎన్నికలలో బరిలోకి దిగితే అఖండ మెజారిటీతో విజయం చేజిక్కించుకోగలదని బహిరంగంగా చర్చ సాగుతుండడం విశేషం. ఏది ఏమైనప్పటికీ నియోజకవర్గంలో లోకేష్ యువగళం పాదయాత్ర ఆఫ్‌సెంచరీ పూర్తి చేసుకున్న సందర్భంగా ఓ ప్రత్యేకతను చాటుతూ, పల్లె రఘునాథ్ రెడ్డి అశేష జనవాహిని మధ్య పాదయాత్రను విజయవంతం చేయడం పట్ల పార్టీ వర్గాల్లో నూతనోత్తేజాన్ని రేకెత్తించినట్లు అయ్యింది.

తిరుమలలో గంజాయి విక్రయాలు.. జగన్ పాలనకు ప్రతీక

- ఉమా మహేశ్వరనాయుడు తీవ్ర ఆగ్రహం

మాట్లాడుతున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 27 ప్రభాతవార్త : సాక్షాత్తు కలియుగ దైవం వెలిసిన తిరుమల పుణ్యక్షేత్రంలోనూ మత్తుమందులు విక్రయించడం ప్రభుత్వానికి సిగ్గు చేటని.. ఇదే జగన్ పాలనకు ప్రతీక అని కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. కళ్యాణదుర్గంలోని ఎన్టీఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ.. జాతీయ నార్కోటిక్స్ బ్యూరో గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా గంజాయితోపాటు వివిధ రకాల మత్తు పదార్థాలు పట్టుబడ్డట్లు వివరిస్తున్నాయన్నారు. దీంతో రాష్ట్రంలో ఎంత మేరా మత్తు పదార్థాలు విక్రయాలతో పాటు వినియోగం ఉందో అర్థమవుతోందని ఆయన వివరించారు. కేవలం ప్రభుత్వం అక్రమ సంపాదన పైన దృష్టి సారించి యువత భవితపై దుష్ప్రభావం చెప్పే విధంగా పాలన కొనసాగిస్తోందని ఉమా మహేశ్వరనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత యువతి రమాదేవిని అతి కిరాతకంగా చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

- రమాదేవి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి

నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పిఎస్ నేతలు

శెట్టూరు, మార్చి 27 ప్రభాతవార్త : మండల కేంద్రం బస్టాండ్ వద్ద ఎమ్మార్పిఎస్ శెట్టూరు మండల అధ్యక్షులు చింతర్లపల్లి గౌరయ్య మాదిగ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు రాస్తారోకో, ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా (సత్యసాయి పుట్టపర్తి) ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ.. అనంతపురంజిల్లా నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన దళిత యువతి రమాదేవిను, ప్రేమించి, పెళ్లిచేసుకుంటానని లొంగదీసుకుని, నమ్మించి మోసం చేసి, అతి కిరాతకంగా చంపిన జాఫర్ వలిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ తదితరకేసులను నమోదుచేసి కఠినంగాశిక్షించాలని వారు డిమాండ్‌చేశారు. రమాదేవి కుటుంబానికి 50 లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, సమాజంలో దళిత మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు కుందుర్పి లక్ష్మణమూర్తి మాదిగ, శెట్టూరు సిపిఐ నాయకులు బోయ నరసింహులు, చింతరపల్లి మాజీ సర్పంచు బాబురావు, కైరేవు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 30న కనకదాస్ నూతన విగ్రహం స్థాపన

కుందుర్పి, మార్చి 27 ప్రభాతవార్త : మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక వైఎస్ఆర్ విగ్రహం పక్కన కురుబ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30న నూతన శ్రీ భక్త కనకదాస్ విగ్రహ స్థాపన మహోత్సవ వేడుకలు చేస్తున్నట్లు ఆ కులస్తులు పేర్కొన్నారు. పూర్వ కులస్తులు ఆర్థిక వితరణ నేతృత్వంతోనే అత్యంత సుందరంగా కనకదాసు విగ్రహంతోపాటు, విగ్రహ స్థాపనకు ఉప ధేవాయులయంలా నిర్మించిన విషయం విధితమే. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర, స్త్రీశిశుసంక్షేమ శాఖమంత్రి విచ్చేయనున్నట్లు సమాచారం తెలిసింది. ఈ కార్యక్రమానికి మండలంలోని కురుబ కులస్తులందరూ విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని కోరారు.

నేటినుండి శ్రీ లక్ష్మీరంగనాథస్వామి జాతర ప్రారంభోత్సవం

బ్రహ్మసముద్రం మార్చి 27 ప్రభాతవార్త, : మండలంలోని వేపులపర్తిలో వెలసిన శ్రీ లక్ష్మీరంగనాథస్వామి జాతర మహోత్సవం ప్రారంభం అవుతుందని గ్రామ పెద్దలు తెలిపారు.కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా కొలిచే శ్రీ లక్ష్మీరంగనాథస్వామి పశువులజాతర,స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు తెలిపారు

రేపటి వైయస్ఆర్ ఆసరా కార్యక్రమంను విజయవంతం చేయండి ఎంపిపి

బ్రహ్మసముద్రం మార్చి 27 ప్రభాతవార్త, : మంగళవారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్ అవరణంలో 10,30 నిమిషాలకు జరిగే 3వ విడత వైయస్ఆర్ ఆసరా కార్యక్రమంను విజయవంతం చేయాలని ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంకు స్త్రీశిశు సంక్షేమశాక మంత్రి ఉషాశ్రీచరణ్ ముఖ్యఅథిదిగా హాజరౌతారని అన్నారు ఈ కార్యక్రమంకు మండలంలోని ఎంపిటీసీలు,సర్పంచ్‌లు, ముఖ్యనాయకులు కార్యకర్తలు అందరూ హాజరై కార్యక్రమంను విజయవంతం చేయాలని అన్నారు

ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి

రాహుల్‌గాంధీపై అనర్హతవేటు వేయడంపై ధర్నా నిర్వహించిన నాయకులు

బ్రహ్మసముద్రం మార్చి 27 ప్రభాతవార్త, : కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై అనర్హతవేటు వేయడంపై మండల కాగ్రెస్ నాయకులు క్రిష్ణమూర్తి అధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి నిరసనలు తెలిపారు.రాజకీయంగా ఎదుర్కోనే చేతకాక అనర్హత పేరుతో రాహుల్‌గాంధీపై కక్షసాదిస్తున్నా రని అన్నారు అనంతరం ర్యాలీ నిర్వహించారు

ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఏప్రిల్ 3వ తేది నుంచి 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు

మాట్లాడుతున్న ఎంఈఓ

బెలుగుప్ప, మార్చి 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలో మండల విద్యాధికారి మల్లారెడ్డి ఏప్రిల్ 3 నుంచి 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తామని విలేకర్లతో తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. మండలంలో 567 మంది విద్యార్థులు ఉన్నారని, వీరికి రెండు సెంటర్లను ఏర్పాటు చేశామని, ఒకటి శ్రీనివాస విద్యానికేతన్, బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి 8:45 గంటలకే హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, బాలగుర్రప్ప, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి ఆపరేషన్

ఉచితంగా కంటి అద్దాలను అందిస్తున్న మహిళా సంఘ సభ్యులు

బెలుగుప్ప, మార్చి 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలో వాసవి కళ్యాణ మండపంలో ఆర్య వైశ్య సంఘ మహిళా సభ్యులు సోమవారం రోజు 167 మంది వృద్దులకు గాను 80 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేసి 87 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వచ్చిన వృద్దులందరికీ తగిన సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరూ మరల క్యాంపు ఏర్పాటు చేసినప్పుడు మండలంలో ఉండే వృద్దులు ఈ క్యాంపుకు తరలి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉచిత వైద్య టిఎంఆర్ శివప్రకాష్, ఆర్య మహిళా సంఘ సభ్యులు జ్యోతి, ప్రణయరాణి, రజిత లక్ష్మి, శశికళ, భువనేశ్వరి, విమల, అర్చన, యశ్వత్, జగదీష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌కి ఎంపికైన విద్యార్థులు

ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు

బెలుగుప్ప, మార్చి 27 ప్రభాతవార్త : బెలుగుప్ప మండల పరిధిలో గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు స్కాలర్‌షిప్‌కు ఎంపికైనందుకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు టి.భవ్యశ్రీ, మహ్మద్ ముస్తఫ్, 2023-24 సంవత్సరానికిగాను నాలుగు సంవత్సరాల వరకు స్కాలర్‌షిప్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఉపాధ్యాయురాలు వెంకట లక్ష్మి, బయాలజికల్ ఉపాధ్యాయురాలు శైలజా తదితరులు పాల్గొన్నారు.

నేడే.. మహిళా ఆసరా

బెలుగుప్ప, మార్చి 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలో 3వ విడత మహిళా ఆసరా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని రవితేజ వెలుగు అధికారి ఏపిఎం రామ్మోహన ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మండలంలో 775 మంది సంఘాలలో 7754 సంఘ సభ్యులు ఉన్నారని వారికి 5,49,38,143 రూపాయలు వారి బ్యాంకు అకౌంట్లలో డబ్బులు పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డి హాజరవుతారని మండలంలో పని చేసే వైకాపా నాయకులు, మహిళా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

తుంగభద్రపై నిర్మిస్తున్న అప్పర్‌డ్యాంని ఆపండి- సిపిఐ

విలేకర్లతో మాట్లాడుతున్న దృశ్యం

బొమ్మనహాళ్, మార్చి 27 ప్రభాత వార్త : మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలో సోమవారం సిపిఐ జిల్లా నాయకులు ఎం.జగదీష్ విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. తుంగభద్ర జలాశయం నాలుగు జిల్లాలకు తాగు, సాగు నీరు అందిస్తుందని అలాంటి డ్యాంపై బిజెపి ప్రభుత్వం రాయలసీమను కరువు ప్రాంతంగా మార్చాలన్న దురుద్దేశంతో కర్ణాటకలో జాతీయ అప్పర్ డ్యాంకు బిజెపి ప్రభుత్వం 5300 కోట్లు పార్లమెంట్‌లో చర్చించకుండా జీవో చేసిందని ఇది బిజెపి స్వార్థమేనని విమర్శించారు. బిజెపి చేస్తున్న కుట్రపూరితచట్టాలకు వ్యతిరేకంగా రైతులను చైతన్యవంతులను చేయడానికి అటు కర్ణాటక, ఇటు ఆంధ్ర రైతులతో కలిసి, పాదయాత్ర కోసం ప్రణాళిక సిద్ధం చేశామని, అందుకోసం రూట్‌మ్యాప్ సిద్ధం చేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాయదుర్గం నియోజకవర్గం సంఘం అధ్యక్షులు మల్లికార్జున, ఉపాధ్యక్షులు గోవిందు, రాయదుర్గం రైతు సంఘం కన్వీనర్ నాగార్జున, కణేకల్లు రైతు సంఘం అధ్యక్షులు గౌస్, జిల్లా నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి ఇలవేల్పుగా విరజిల్లుతున్న శ్రీ ఈరగాళ్లు..

- ఐదు ఏళ్లకు ఈరగాళ్ల జాతర మహోత్సవం

- హైదరాబాద్ నవాబుల కాలంలోనే సమాధి నిర్మితం

స్వామి సమాధి వద్ద ఈరగాళ్ల ఉప దేవాలయం

కుందుర్పి, మార్చి 26 ప్రభాతవార్త : మండలంలోని మలయనూరు గ్రామ పంచాయితీ, మజరా గ్రామం వడ్డె పాలెం గ్రామంలో వాల్మీకి కులస్తుల ఆరాధ్య దైవంగా తమ ఇంటి ఇలవేల్పులుగా వెరజిల్లుతున్నాడు. శ్రీఈరగాళ్ల స్వామి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ స్వామి వారు రెండు చేతులతో కత్తులు చేతబూని గుర్రం పైన స్వారీ చేస్తూ ఉన్నట్లు ఆయన నిజస్వరూపంలో వెలిశాడు. పచ్చని చెట్ల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో సువిశాలమైన ప్రాంగణంలో ఇక్కడ స్వామి ఈ సమాధి ముందు తూర్పు దిశగా ముఖ ద్వారంతో మూడు రాతి ప్రథములతో విభూతి మూడు అడ్డునామాలు ధరించి శ్రీ ఈరగాళ్లు పాళెగాడిలా కొలువుదీరేలా ప్రతిష్టించాడు. ఇప్పటికే దేవాలయ కమిటీ భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లను సిద్ధం చేశారు. శ్రీ ఈరేగాళ్లు స్వామి ప్రత్యేక విశిష్టతలోకి వెళితే.. 1379లో ఘన చరిత్ర కలిగిన హైదరాబాద్ నవాబు కాలంలోనే ఈ ప్రాంతంలోకాకుండా వేరే ప్రాంతంలోనూ హిందువులకు-ముస్లింలకు మధ్యన యుద్ధం జరిగింది. ఈ సమరంలో ముస్లింలకు హిందువులైన మల్లయనూరు చెందిన మల్లప్ప నాయకుని వంశీయులు అయిన ఈరగాళ్లు కత్తితో ముస్లింల సైన్యబృందాన్ని అందరిని సంహరించగా అందులో ఒక్క ముస్లిం సోదరుడిని జాలితో వదిలేశాడు అని పేర్కొన్నారు. ఈ సమరంలో కత్తితో సంహరం చేసిన ఈరగాళ్లు రక్తపు మరకలు కత్తిని బావితో నీటితో కడిగేలా శుభ్రం చేస్తుండగా మిగిలిన ఏకైక ముస్లిం ముతక హిందువు ఈరన్నను వెనక నుంచి కాపుకాసి కత్తితోనరకగా అతని తలతెగిమాకళ్యాణదుర్గం, తాలూకాలోని బ్రహ్మసముద్రం మండలంలోని రెండు చెర్ల, గ్రామం, చెరువు కట్ట పైన పడగా, అతని మొండెము అక్కడే అతని వాహనమైన అశ్వంపైన కత్తులను వేసుకుని మండలంలోని వడ్డె పాలెం గ్రామ చివరన గుర్రం కత్తులు, ఈరగాళ్లు మొండెంను పడేసింది. ఈ స్థలం అత్యంత పవిత్రమైన పుణ్య పవిత్ర స్థలం కాగా, ఈ స్థలంలోనే ఈరగాళ్ల మొండము, కత్తులను ధరణిలో పాతిపెట్టి సమాధిని నిర్మించారు. ఈ స్వామివారు ఆ గ్రామవాసికి కలలో వచ్చి ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఈరన్న జాతర చేయాలని, ఇక్కడ ఈరగాళ్లు స్వామి అయిన నేను వెలిసినని నన్ను గ్రామస్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో సక్రమంగా జాతరచేసుకుంటే గ్రామాన్ని సురక్షితంగా కాపాడుతానని పై విధంగాచెప్పి పిదపకనిపించకుండా మాయంఅయ్యారని మహిమాన్వితుడు సత్య ప్రమాణ దేవుడు కథ సారాంశం. ఈ జాతర రెండవ రోజు రాగానే స్వామివారికి ప్రత్యేక పూజలను మంత్రోచ్చారణల మధ్య రహస్యంగా నిశ్శబ్దంగా ఎవరు ఈ కార్యక్రమంను తిలకించకుండా ఈ జాతర చేసే నిర్వహకులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో నిర్వహకులు చేయాలి. జాతర మూడోరోజు ఈ గుడికట్ట ధారులు , అన్నదమ్ములు స్వామివారికి నివేదించిన భిన్నమైన నైవేద్యమును వారు భుజిస్తారు. తద్వారా ఈ నైవేద్య ప్రసాదం ఒక మెతికను సైతం ఇతరులకు ఇవ్వరాదు. ఈ నైవేద్యం మిగిలితే ధరణిలో పాతిపెట్టాలి. ఈ సన్నిధి వద్ద ఆదిశేషుడు సర్వ రూపంలో నిత్యం సంచరిస్తున్నట్లు గ్రామస్తులు ప్రత్యక్షంగా కనిపించినట్లు తెలిపారు. ఈ స్వామి వారికి ప్రతి గురువారం భక్తులకు అన్న సంతర్పణ చేపట్టేవారు. ఈ స్వామివారికి ఇతర దేవతల తరహాలో కాకుండా నైవేద్యమును సమర్పించడం ఇందుకు భిన్నంగా ఉంటుంది. వందల సంఖ్యలో భక్తాదులు మేకపోతులను స్వామివారికి వదిలి తమ భక్తిభావాన్ని చాటుకోవడం విశేషం. జుపతి ఐదేళ్లకు ఒకసారి ఈ జాతర రావడం, నుమలయనూరు, శృగులపల్లి, వడ్డెపాలెం మూడు గ్రామాల వాల్మీకి కులస్తులు అన్నదమ్ములు, గుడి కట్ట దారులు మొక్కుబడులు రూపంలో వందల సంఖ్యలో మేకపోతులను వదిలి తన భక్తి భావాన్ని చాటు కోవడం విశేషం. ఈ ఆచారం అనాదిగా నెటిదాకొనసాగుతూ నేటి వరకు కొనసాగుతుంది. రెండో రోజు మధ్యాహ్నం 3 గంటలకు భక్తులకు స్వామి సన్నిధి వద్ద కమిటీ వారు భరీ ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం చేపట్టారు. ఈ చిన్న కుగ్రామమైన శ్రీ ఈరగాళ్లు జాతరకు గ్రామస్తులు, వాల్మీకి సోదర అన్నదమ్ములు సుమారు రూ.50 లక్షల దాకా సొమ్మును వెచ్చించి ఎంతో అంత్యంత వైభవంగా జాతర చేయడం విశేషంగా చెప్పుకోవచ్చు.

యువగళం పాదయాత్ర దిగ్విజయం చేసినందుకు కృతజ్ఞతలు

- మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి టౌన్, మార్చి 27, ప్రభాతవార్త : నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగిన నారాలోకేష్ యువగళం పాదయాత్ర అత్యంత దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ మంత్రి పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ యాత్ర విజయవంతం కావడానికి కృషి చేసిన టిడిపి కుటుంబ సభ్యులందరినీ అభినందించారు. సోమవారం ఆయన టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, ఈ నెల 21న నారా లోకేష్ యువగళం పాదయాత్రం కదిరి నియోజకవర్గం నుండి పుట్టపర్తి నియోజకవర్గంలోకి ప్రవేశించిందని, తరువాత ఒక ప్రభంజనాన్ని తలపించేలా లోకేష్‌కు ప్రజలు, మహిళలు ఘనస్వాగతం పలికుతూ హారతులు పట్టారన్నారు. 1983 లో నందమూరి తారకరామారావును ప్రజలు ఏ విధంగా ఆదరించారో అదే స్థాయిలో లోకేష్‌కు నిరాజనాలు పలికారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని వేలాది మంది మహిళలు, యువతీయువకులు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎంతో ఉత్సాహంగా తరలివచ్చి తమ సమస్యలు నారాలోకేష్ దృష్టికి తీసుకువచ్చారన్నారు. పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి టిడిపి కార్యకర్తల కుటుంబ సభ్యులందరికీ పేరుపేరున అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా బైసాని రాంప్రసాద్

బైసాని రాంప్రసాద్

హిందూపురం టౌన్, మార్చి 27 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా హిందూపురం పట్టణానికి చెందిన బైసాని రాంప్రసాద్‌ను రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణప్రసాద్ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆదివారం అనంతపురంలోని ఓ కళ్యాణమండపంలో చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా నూతన చాంబర్ షాప్ కామర్స్ ప్రారంభిస్తూ అధ్యక్షునిగా రాంప్రసాద్‌ను నియమించారు. జిల్లా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన బైసాని రాంప్రసాద్‌ను పలువురు వాణిజ్య విభాగం పరిశ్రమల విభాగం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండు జిల్లాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్ స్పందనకు 42 అర్జీలు

పుట్టపర్తి, మార్చి 27, ప్రభాతవార్త : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎస్‌పి కార్యాలయం నందు నిర్వహించి స్పందన కార్యక్రమంలో 42 ఫిర్యాదులను ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ స్వీకరించారు. సోమవారం జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై బాధితులు ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్‌లకు ఫిర్యాదుల అందజేశారు. ప్రతి ఒక్కరూ నేరుగా తమతమ సమస్యలను ఎస్‌పి, ఎఎస్‌పిలకు విన్నవించారు. కుటుంబ కలహాలు, భర్త,అత్తారింటి వేధింపులు, ఉద్యోగమోసాలు, భూ వివాదాలు, రస్తా వివాదాలు, ఆర్థిక నేరాలు, సైబర్ నేరాలు, వంటి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. న్యాయస్థానాల్లో ఉన్న విషయాల పట్ల కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని ఎస్‌పి ఆదేశించారు. పోలీస్ పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలన్నారు. స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులు, సిబ్బందిని ఎస్‌పి, ఎఎస్‌పిలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లాకు నాలుగు 104 సంచార వైద్యశాలలు

-ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), మార్చి 27, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి నూతన జిల్లాకు నాలుగు 104 సంచార వైద్యశాలలు మంజూరైనట్లు సంచార వైద్యశాలలను జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ప్రారంభించారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో నూతన సంచార వైద్యశాలలను పచ్చజెండా ఊపి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంచార వైద్యశాలల ద్వారా మెరుగైన వైద్యసేవలు ప్రజల వద్దకే వెళ్ళి అందించాలన్నారు. డిఎంహెచ్‌ఓ డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, కేటాయించిన నాలుగు సంచార వైద్యశాలల్లో మడకశిర, గోరంట్ల, ముదిగుబ్బ మండలాలకు ఒక్కొక్కటి కేటాయించడం జరిగిందని, మిగిలిన ఒక్కవాహనాన్ని బ్యాకప్‌గా ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 జిల్లా నోడల్ ఆఫీసర్ సెల్వియా, జిల్లా మేనేజర్ శంకర్, ఆపరేషనల్ ఎగ్జిక్యూటివ్స్ రామకృష్ణ, ఆదినారాయణ, జాబీర్, పాల్గొన్నారు.

29న బస్టాండ్, వారపుసంత బహిరంగవేలం

లేపాక్షి, మార్చి 27 ప్రభాతవార్త : 2023-24 సంవత్సరానికి గాను లేపాక్షి పంచాయతీకి చెందిన వారపుసంత, బస్టాండ్ ఈనెల 29వతేదీన వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర సోమవార ం తెలిపారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించడం జరుగుతుందని వేలంలో పాల్గొనేవారు వారపుసంతకు 20 వేలు, బస్టాండ్‌కు 2 లక్షల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన తెలియచేశారు.

స్పందన అర్జీలను బాధ్యతతో పరిష్కరించండి

-జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తి రూరల్,మార్చి 27, ప్రభాతవార్త : స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు బాధ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించి స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 190 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని, ఇందులో ఎలాంటిఅలసత్వం పనికి రాదన్నారు. అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీలు రీ ఓపెన్ కాకుండా చూడాలన్నారు. స్పందన అర్జీలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకొని వాటి పరిష్కారానికి కృషిచేయాలని అధికారులకు సూచించారు.

జగన్ సీయంగా ఉన్నంతవరకే మహిళలు శక్తివంతులుగా ఉంటారు..!

-వెఎస్సార్ ఆసరా కార్యక్రమంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి-995 సంఘాల్లోని 9,950 మంది మహిళలకు రూ.7.75 కోట్ల మెగా చెక్కు పంపిణీ

మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు

ఉరవకొండ, మార్చి 27 ప్రభాతవార్త : రాష్ట్రంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకే మహిళలు శక్తివంతులుగా ఉంటారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ ఆవరణంలో సోమవారం వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు ఘనంగా జరుగగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మండలంలోని 995 స్వయం సహాయక సంఘాల్లో 9,950 మంది మహిళలకు 7,57,47,009 రూపాయల మెగా చెక్కును అందజేశారు. ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత జ్యోతి ప్రజ్వళన, అనంతరం వైఎస్సార్ ఆసరా బ్రోచర్ల ఆవిష్కరణ, సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాలు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ అట్టడుస్థాయిలోవున్న మహిళలు బాగుపడాలంటే అది జగన్‌తోనే సాధ్యమని గత తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు తన పార్టీ నాయకులు, కార్యకర్తలు దోచి పెట్టాడేతప్ప మహిళాభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. 40 సంవత్సరాల అనుభవం తనదని చెప్పుకునే చంద్రబాబుకు నైతికతన లేదని మంచిని మంచని చెప్పలేని బుద్ధి హీనుడన్నారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో కుంభకోణం చేసి కోట్ల రూపాయలు కొల్లగొట్టాడన్నారు. జగన్ పేదల సొంతింటి కలను సాకారం చేయడానికి ఇంటిస్థలాలు ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేపడితే కోర్టుకు వెళ్లి అడ్డుకున్న చరిత్ర ఆయనదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

మనల్ని కాదని కర్ణాటకలో ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేయలేరు

- కళ్యాణ రాజ్య ప్రగతి పార్టీ (కెఆర్‌పి) అధ్యక్షుడుగాలి జనార్ధన్‌రెడ్డి

అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల తరువాత మమ్మల్ని కాదని ఎవ్వరూ అధికారం లోకి రాలేరని కర్ణాటక మాజీ మంత్రి, మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కళ్యాణ రాజ్య ప్రగతి పార్టీ (కెఆర్‌పి) అభ్యర్థులు ఊహించని విజయాలు సాధిస్తారని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లాలోని హిరియూరులో ఏర్పాటు చేసిన రోడ్‌షోలో గాలి జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. హిరియూరులోని ప్రముఖ దేవాలయాల్లో గాలి జనార్ధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. తరువాత జరిగిన బహిరంగ సభలో కేఆర్‌పి పార్టీ అధ్యక్షులు గాలి జనార్ధన్‌రెడ్డి ఆ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి నాయకుల మీద మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్‌రెడ్డి విరుచుకుపడ్డారు. హిరి యూరు అసెంబ్లీ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ నాయకులు మాజీ మంత్రి డి.సుధాకరన్‌ను ప్రకటించింది. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి డి.సుధాకర్ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే ఆయనున్న మంత్రిని చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధైర్యంగా, బహిరంగంగా చెబుతారా..? అని గాలి జనార్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. డి.సుధాకర్ ఇక్కడి నుంచి గెలిచినా ఆయన్ను కాంగ్రెస్ పార్టీ మంత్రిని చెయ్యలేదని గాలి జనార్ధన్‌రెడ్డి ఆరోపిం చారు. సిట్టింగ్ ఎమ్మెల్యే పూర్ణిమా మల్లీ బిజెపి టికెట్టు మీద పోటీ చేసి విజయం సాధించినా ఆమెను కూడా బిజెపి నాయకులు మంత్రిని చెయ్య లేరని, పూర్ణిమా ఎమ్మెల్యేగానే ఉంటారని గాలి జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. అయితే కెఆర్‌పి పార్టీ అభ్యర్థి హెచ్.మహేష్‌ను మీరు గెలిపిస్తే ఆయన్ను తాను కచ్చితంగా నేను మంత్రిని చేస్తానని, ఇన్ని ఏళ్లలో జరగని అభివృద్ధిని తాను చేసి నిరుపిస్తానని గాలి జనార్ధన్‌రె డ్డి ఛాలెంజ్ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కెఆర్‌పి నుంచి 30 మందికి పైగా ఎమ్మెల్యేలు విజయం సాధిస్తా రని, మమ్మల్ని కాదని ఎవరూ కర్ణాటకలో ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని మాజీ మంత్రి మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్‌రెడ్డి జోష్యం చెప్పారు. గాలి జనార్ధన్‌రెడ్డి బహిరంగ సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరు కావడంతో ఆ పార్టీ నాయకులు మంచి ఊపు మీద ఉన్నారు.

కెఆర్‌పి అధ్యక్షుడు గాలి జనార్ధన్‌రెడ్డి

రమాదేవి కుటుంబానికి న్యాయం చేయాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 27 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలో జిల్లా పరిషత్ దగ్గర ఉన్నటువంటి డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర నార్పల మండలం, బొందలవాడ గ్రామానికి చెందిన దళిత యువతి రమాదేవి హత్య ఖండిస్తూ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు, ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మార్పి ఎస్ నాయకులు నిరసన తెలియజేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి హంతకుడు జాఫర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మార్పిఎస్ నాయకులు వై.భీమలింగ, మెచ్చిరి, జయప్రకాష్, లక్ష్మన్నలు మాట్లాడుతూ.. బొందలవాడ గ్రామంలో నివాసం ఉంటున్న దళిత యువతిని జాఫర్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో వేదించి పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి రమాదేవిని హత్య చేసి చెరువులో పడేయడాన్ని ఎమ్మార్పిఎస్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అలాగే జాఫర్‌ను కఠినంగా శిక్షించాలని, రమాదేవి కుటుంబానికి ప్రభుత్వం తక్షణం 50వేలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, 5 సెంట్లు స్థలం ఇవ్వాలని, లేని పక్షంలో ఎమ్మా ర్పి ఎస్ ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యోమాలు మరింత చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాండు, కొత్తపల్లి గోవింద్, ఆ లూరు గంగాధర్, మండల పక్కీరప్ప, ముత్యాలు, భాను ప్రకాష్, లక్ష్మన్న, మహేష్ యాదవ్, పెద్దన్న, చంద్ర, రామచంద్ర, మురళీ, రమేష్, లక్ష్మన్న, రామాంజినేయులు, తరు ణ్, వెంకటేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పిఎస్ నేతలు

తెలుగు రాష్ట్రాల పిల్లలకు సువర్ణ అవకాశం

- జీ తెలుగు డ్రామా జూనియర్స్ ఆడిషన్స్ మార్చి 30న మన కర్నూలులో..

అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో

ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుండే జీ తెలుగు ఇప్పుడు డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్‌లో మీ ముందుకు వచ్చేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని పిల్లల్లోని నటర ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామా జూనియర్స్ సీజన్ 6 ప్రారంభించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే విజయవంతంగా 5 సీజన్లను పూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్‌తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. అంతేకాదు ప్రతిభగల గాయనీ గాయకులను ఆడిషన్‌కి ఆహ్వానిస్తోంది. డ్రామా జూనియర్స్ సీజన్-కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులతోపాటు సంగీతంపై మక్కువ గల వారికి ఇదే చక్కని అవకాశం. 3 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇదే సువర్ణ అవకాశం. మీ పిల్లలకు నటనపై0 ఆసక్తి ఉంటే తప్పకుండా ప్రోత్సహించి వారి భవిష్యత్తుకు బాటలు వేయండి. విజయవంతంగా కొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్ తోపాటు సింగింగ్ షో కోసం ఆల్‌రౌండ్ ఆడియన్స్ నిర్వహించనుంది. గాయకులుగా మారాలని కలలు కనే అన్ని వయస్సుల వారికి అద్భుత అవకాశం అందిస్తోంది మీ జీ తెలుగు. మార్చి 30న హోటల్ ప్రైమ్వ్యూడ్, కర్నూలు రైల్వే స్టేషన్ కాంపౌండ్, కర్నూలులో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆడిషన్లు నిర్వహించ బడుతాయి. ఏవైనా సందేహాలు ఉంటే 915498409 నెంబర్‌కి కాల్ చేయవచ్చని, తదుపరి వారాల్లో ఆం ధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రముఖ నగరాలైన విజయవాడ, రాజమహేంద్రవరం, తిరుపతి, విశా ఖపట్నం, నెల్లూరు, ఖమ్మం, కరీంనగర్, హనుమకొండ నగరాల్లో కూడా ఆడిషన్స్ నిర్వహించబ డుతాయి.

జీ తెలుగు డ్రామా ఆడిషన్స్ ఇమేజ్ ఫోటో

పాఠశాలలకు ఒంటిపూట బడులు వెంటనే ప్రకటించాలి

- ఏఐఎస్ఏ నాయకులు మంజునాథ్

రాప్తాడు, మార్చి 27 ప్రభాతవార్త

పాఠశాలలకు ఒంటిపూట బడులు వెంటనే ప్రకటించాలని ఏఐఎస్ఏ నాయకులు మంజునాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అసోషియేషన్ నాయకులు మంజునాథ్ మాట్లాడుతూ.. ఎండలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి. పగటిపూట ఉక్కపోతతో జనాలు అల్లాడుతున్నారు. పగలు ఎండకు తట్టుకోలేక పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులుచాలా ఇబ్బంది పడుతున్నారు.

అదే విధంగా ఒంటిపూట బడులు ప్రకటిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. మరి విద్యాశాఖ అధికారులు మామూ లుగా మార్చి 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించేవారు. కానీ ఈ రోజుకి 26 తారీఖు అయినా కూడా విద్యాశాఖ అధికారులు ఎలాంటి ప్రకటన చేయక పోవడాన్ని ఏఐఎస్ఏగా తీవ్రంగా ఖండిస్తున్నాం. మరి అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని గదుల్లో ఫ్యాన్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని చోట్ల ఉన్న ఆ ఫ్యాన్లు రిపేరీకి వచ్చి పని చేయట్లేదు. కరగతి గదుల్లో విద్యార్థులు ఉక్కపోతకు విలవిలలాడుతున్నారు. ఇది తెలిసినా కూడా మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుళ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోంది. మరి ఇప్ప టికైనా విద్యాశాఖ అధికారులు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పాఠశాలలకు ఒంటి పూట బడులు ప్రకటిం చాలని ఏఐఎస్ఏ నాయకులు డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న ఏఐఎస్ఏ నాయకులు మంజునాథ్

మున్సిపాలిటీ చెత్త పన్ను రద్దు చేయాలి

- సెంట్రల్ పార్కు స్థలాన్ని కాపాడాలి - సిపిఎం నేతల డిమాండ్

అనంతపురం అర్బన్, మార్చి 27 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం జరుగుతుండటంతో సిపిఎం పార్టీ ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో పెంచిన ఇంటి పన్నును తగ్గించాలని చెత్త పన్నులు రద్దు చేయాలని, ప్రభుత్వ స్థలాలను కాపాడాలని, సెంట్రల్ పార్కు స్థలమును సర్వే చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్కును ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. సెంట్రల్ పార్కు స్థలాన్ని మున్సిపాలిటీ రెవెన్యూ విభాగం స్వాధీనం చేసుకుని అక్కడ సెంట్రల్ పార్కు ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పిన మున్సిపల్ అధికారులకు చెవికి ఎక్కడం లేదని తెలిపారు. అనంతపుం నగరంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని కావున కుక్కలను నగరానికి దూరంగా తీసుకెళ్లి వాటిని సంరక్షించాలని కోరారు. మున్సిపాలిటీ డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి ధర్నా దగ్గరకు వచ్చి మీరు చేస్తున్నటువంటి డిమాండ్స్ పైన కౌన్సిల్ సమావేశాల్లో చర్చిస్తామని తెలపడంతో ధర్నా కార్యక్రమం విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు వెంకటనారాయణ, ప్రకాష్, మసూద్, బాబు, వలీ, ప్రసాదు, ఎన్టీఆర్ శీనా, రాజు, కెవిపిఎస్ వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్య దర్శి నరసింహారెడ్డి, రజక వృత్తి దారుల సంఘం నాయకులు నాగభూషణం, శివరుద్ర, మల్లు, ఇస్మాయిల్, నాగరాజు, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సీపీఎం నేతలు

డిప్యూటీమేయర్ కొగటం విజయ భాస్కర్ రెడ్డికి సమస్యలను తెలియజేస్తున్న దృశ్యం

నారా లోకేష్‌కి సమస్యలను వివరించిన నాయీబ్రాహ్మణులు

శింగనమల, మార్చి 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలంలో నాయీబ్రాహ్మణులు యువనేత నారా లోకేష్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ఎం.ఆదినారాయణ, నాయీబ్రాహ్మణ సాధికార కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్, రాజు, త్యాగరాజులు మాట్లాడుతూ.. తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. శౌర వృత్తిదారు లు, వాయిద్య కళాకారులకు ప్రమాద భీమా సౌకర్యాన్ని కల్పించాలని, 50 సంవత్సరాలు దాటిన నాయీబ్రాహ్మణులకు పెన్షన్ కల్పించాలి, శాసనమం డలిలో నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించాలి, బిసి కార్పోరేషన్ ద్వారా విరివిగా రుణాలు కల్పించాలి, దేవస్థానల పాలక వర్గాల్లో నాయీబ్రా హ్మణు లకు అవకాశం కల్పించాలన్నా రు. ఈ సందర్భంగా నారా లోకేష్ స్పందిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక శౌర వృత్తిదారులకు, వాయిద్య కళాకా రులకు చంద్రన్న భీమా పథకం కింద 10 లక్షల భీమా సౌకర్యా న్ని కల్పిస్తామని, నాయీబ్రా హ్మణులకు శాసనమండలిలో అవకాశం కల్పిస్తామని, శౌర వృత్తి దారులకు కార్పోరేషన్ ద్వారా సబ్సిడి రుణాలు అందిస్తామని తెలిపారు.

నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయీ బ్రాహ్మణులు

ఆరు బయలు ఖైదీలకు వైద్య పరీక్షలు

- జనరల్ సర్జన్ డా.రమణానాయక్

శింగనమల, మార్చి 27 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని బుక్కరాయ సముద్రం మండలం ఆరు బయలు కారాగారం ఖైదీలకు సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించినట్లు శింగనమల కమిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షణ అధికారి జనరల్ సర్జన్ డా.రమణానాయక్ తెలిపారు. జైలు సూపరింటెండెంట్ చిన్నారావు ఆదేశాల మేరకు.. 31 మంది ఖైదీలకు వైద్యపరీక్షలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరు బయలు కారాగం సిఐ శివశంకర్, ఫార్మసిస్టు పవన్, ఎంఎన్ఓ నాగేంద్ర, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రమణానాయక్

నారా లోకేష్ పాదయాత్రలో దండు శ్రీనివాసులు

శింగనమల, మార్చి 27 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 52వ రోజు పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం అడుగుపెట్టిన సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆయనతో కలిసి జీన బండ్లపల్లిలో పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో సత్యసాయి జిల్లా బికె పార్థసారథితో కలిసి నడిచారు.

నారా లోకేష్‌తో కలిసి పాదయాత్ర చేస్తున్న దండు శ్రీనివాసులు

వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ద్వారా జీవనోపాధి

- వాటర్ సస్టెయినబిలిటీ అవార్డు గెలుచుకున్న అల్ట్రాటెక్ సిమెంట్

అనంతపురం కల్చకరల్, మార్చి 27 ప్రభాతవార్త

పాక్షిక, తీవ్ర కరువు ప్రాంతాలున్నటువంటి ఆంధ్రప్రదేశ్‌లోని రాయల సీమలో నీటి కొరత సమస్యను పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని తాడిపత్రి వద్ద నున్న ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ (ఏపిసీడబ్ల్యూ), అయ్య వారిపల్లి (అనంతపురం జిల్లా), పెట్నికోట (నంద్యాల జిల్లా), గ్రామాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దత్త తీసుకోవడంతోపాటుగా ఇంటిగ్రేటెడ్ వాటరెడ్ ప్రాజెక్టు అమలు చేసింది. ఈ ప్రాంతంలో భూ గర్భ జలాలు సంవత్సరానికి 30 శాతం చొప్పున అడుగంటి పోతున్నాయి. ఈ యూనిట్ ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ ద సెమి అరిడ్ ట్రోఫిక్స్ (ఇక్రిశాట్)తో భాగస్వామ్యం చేసుకుని ఈ ప్రాజెక్టు అమలు చేయడంతోపాటుగా నీటి కొరత, బూసార క్షీణత, తక్కువ పంట దిగుబడి సమస్యలను పరిష్కరించడం ద్వారా గ్రామస్తుల ఆదాయ స్థాయి, జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తుం దని సంస్థ ప్రతినిధులు తెలిపారు. భారతదేశంలో అతి పెద్ద సిమెంట్, ఆర్ఎంసి కంపెనీ అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్‌కు అత్యంత ప్రతిష్టాత్మకమైన వాటర్ సస్టెయినబులిటీ అవార్డు 2022ను ఎనర్జీ అండ్ రీసోర్స్ ఇన్స్టిట్యూట్, ఇంటర్నేషనల్ వాటర్ అసోషి యేషన్, యునైటెడ్ నేషన్స్ డెవలప్ మెంట్‌ప్రోగ్రామ్ సహకా రంతో అంతర్జాతీయ నీటి దినో త్సవం 2023 సంవ త్సరంగా అందజేసింది. ఈ అవార్డును అల్ట్రాటెక్ రెండవ వాటర్ సస్టె యి నబిలిటీ అవార్డు -20 22-23 వేడుకలో అందజే శారు. అల్ట్రాటెక్ వాటర్ ఫర్ ఆల్ విభాగం కింద గుర్తించడం విశేషం.

అవార్డు అందుకుంటున్న సంస్థ ప్రతినిధులు

ఇరుసు పందెం మొదటి బహుమతి విజేతగా వంకరాజ కాలువ సురేష్

గార్లదిన్నె, మార్చి 27 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని పాతకల్లూరు గ్రామంలో గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఉగాది, శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని ఇరుసు, రాతి గుండు బలప్రదర్శన పోటీలను నిర్వహించగా ఇందులో ఇరుసు పందెం మొదటి విజేతగా వంకరాజుకాలువ గ్రామానికి చెందిన సురేష్ 6వేలు కైవసం చేసుకున్నారు. రెండవ బహుమతిగా కల్లూరు రాజు 3వేలు కైవసం చేసుకోగా 4 బ్యాచ్ విజేతగా విశ్వనాథ్‌లు ఎత్తు పందెంలో గెలుపొందగా అలాగే రాతి గుండు బల ప్రదర్శన పోటీలలో మొదటి బహుమతి విజేతగా కర్నూలు జిల్లా ప్యాపిలి మండలం ముద్దాపురం గ్రామానికి చెందిన రాజశేఖర్ 4వేలు కైవసం చేసుకోగా రెండవ బహుమతి విజేతగా దొన్ని చేడు గ్రామానికి చెందిన ఈశ్వయ్య 3వేలను కైవసం చేసుకోగా మూడవ బహుమతి విజేత ముద్దాపురం గ్రామానికి చెందిన రంగస్వామి వెయ్యిలను గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. తెలుగు సాంప్రదాయానికి పుట్టిని ల్లు లాంటి ఉగాది పండుగ, శ్రీరామనవమి పండుగను పుంస్కరించుకుని గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సాంప్రదా య పోటీలను బల ప్రదర్శనలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అందులో భాగంగానే ఈ పండుగను కూడా ఇలాంటి పోటీలను గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించ సాగడం జరుగుతుందని వారు తెలిపారు.

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

పరమ పవిత్రతకు నిదర్శనం ఉపవాస దీక్ష..ఎంపిపి

బుక్కరాయసముద్రం మార్చి 27 ప్రభాతవార్త

పరమ పవిత్రతకు ముస్లీంలు పాటించే రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు నిదర్శనమని ఎంపీపీ సునీత అన్నారు.సోమవారం బుక్కరాయసముద్రం గ్రామ సమీపాన ముసలమ్మకట్టవద్ద ఉన్న హజరత్ సయ్యద్ ఖాదర్ మొహిద్దీన్‌షా దర్గా ప్రాంగణంలో ఉన్న మస్జిదే ఫాతిమా వద్ద ఎంపీపీ సునీత వైసిపి నాయకులు బుల్లే నారాయణస్వామి ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లీమ్ సోదరులలకు ఇఫ్తార్ విందుకు ఖర్జూరాల ఫ్యాకెట్లును పంపిణీచేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు 30 రోజులపాటు రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు పాటిస్తున్న వారందరికి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి రోజు సూర్యోద యం పూర్వం నుండి సూర్యస్తమయం వరకు అన్న పానీయాలకు దూరంగ ఉంటూ దైవనామస్మరణ చేయడం ఎంతో అదృష్టమన్నారు.తద్వారా తోటి వారి ఆకలి బాధను గుర్తించి సకల ప్రాణులతో జాలి,దయ, కరుణ వంటీ సుగుణాలు అలవడు తాయన్నారు.వేకువ జామునే నిద్ర లేచి భర్త, పిల్లలు కుటుంబ సభ్యలకు సెహరి తయారు చేసే మహిళామణులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మతపె ద్దలు హజరత్ సయ్యద్ అహమ్మద్ పిర్ ఖాద్రి సాహె బ్,నబి రసూల్, సాదిక్‌వలి, హుసేన్ వలి, డిజిటల్ సాహెబ్,మసీదు కమిటీ సభ్యలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లీమ్ సోదరులకు ఖర్జూర ఫ్యాకెట్లను అందజేస్తున్న ఎంపిపి సునీత

యువనేత లోకేష్‌కి నాయీ బ్రహ్మణుల సమస్యలును తెలిపిన నాయకులు

ఆత్మకూరు మార్చి 27 ప్రభాతవార్త

నాయీ బ్రహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను జిల్లాలో యువగళం పాదయాత్ర చెప్పుడుతున్న టిడిపి యువనేత నారా లోకేష్‌బాబుకు సోమవారం రాష్ట్ర నాయీ బ్రహ్మణ సాధికార కమిటీ నాయకుడు ఆత్మకూరు ఆనంద్,సత్యసాయి జిల్లా కన్వీనర్ రామాంజినేయులు కలిసి సమస్యలు తెలియజేసే వినతి పత్ర ం అందజేశమన్నారు. క్షౌర వృత్తిదారులు,వాయిద్య కళాకారులకు ప్రమాదభీమా సౌకర్యాన్ని కల్పించాలని,50 సంవత్సరాలు దాటిన నాయీ బ్రహ్మణులకు పెన్షన్ సౌకర్యం,శాసనమండలిలో నాయీబ్రహ్మ ణులకు అవకాశం,క్షౌర వృతూరులకు బిసి కార్పోరేషన్ ద్వారా రుణాలు, దేవా స్థానాల పాలకవర్గాల్లో అవకాశం కల్పించాలని తెలియజేశామన్నారు. నాయీ బ్రహ్మణుల సమస్యలకు స్పందించి నారా లోకేష్‌బాబు వచ్చే ఎన్నికల్లో తెలు గుదేశం విజయం సాధిస్తుందని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే క్షౌర వృతిదారులుకు, వాయిద్య కళాకారులకు చంద్రన్న బీమా పథకం ద్వారా 10 లక్షలు ప్రమాద బీమా సౌకర్యాన్ని, శాస నమండలిలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయీ బ్రహ్మణుల జిల్లా నాయకులు త్యాగరాజు, సి, యం,రాజు, గంగాధర, శ్రీధర్, సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌బాబుకు విన్నపత్రం అందజేస్తున్న నాయీ బ్రహ్మణ సంఘం నాయకులు

విద్యుత్ సమస్యను త్వోరలోనే పరిష్కరిస్తాం

- ట్రాన్స్‌కో ఎఇ

బుక్కరాయసముద్రం, మార్చి 27 ప్రభాతవార్త

వీలైనంత తొందరగా జనచైతన్య కాలనిలో అదనపు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను పరిష్కరిస్తామని ట్రాన్స్‌కో ఎఇ ప్రసాద్ అన్నారు.సోమవారం బుక్కరాయ సముద్రం పంచాయితీ పరిదిలోని జనచైతన్య కాలనిలో గత కొన్ని సంవత్సరాల నుండి కాలనిలో విద్యుత్ సమస్య అదికంగా ఉందని సోమవారం కాలనివాసులు,టిడిపి మైనార్టీ కమిటి కార్యనిర్వహక కార్యదర్శి పూల బాబాఫక్రుద్దీన్,పూల మాబు,వడ్డే రవి,చాపల మాబు, ట్రాన్స్‌కో ఎఇకి వినతి పత్రం అందజే శారు.ఈ సందర్భంగ వారు అదికారితో మాట్లడుతు కాలనిలో అదిక జనాభ ఉండడంతో విద్యుత్ కనెక్షన్లు ఎక్కవ కావడంతో కాలనిలో తరచుగా విద్యుత్ సమస్య ఏర్పడుతుంది. సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు.ఎఇ త్వోరలోనే కాలనిలో అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫర్‌మర్‌ను ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

ట్రాన్స్‌కో ఎఇకి వినతిపత్రం అందజేస్తున్న కాలనివాసులు

పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు అనుమతించొద్దండి

- ఓపెన్ స్కూల్ పరీక్షల సిఎస్, డిఓలకు డిఇఓ ఆదేశం

అనంతపురం న్యూటౌన్, మార్చి 27 ప్రభాతవార్త

ఏప్రిల్ 3 నుంచి రెగ్యులర్ ఎందో తరగతి పరీక్షలతోపాటు ఓపెన్ స్కూల్ పరీక్షలు కూడా జరుగుతాయని, పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్లు అనుమతించొద్దని అనంతపురం డిఈఓ ఎం.సా యి రామ్ ఆదేశించారు. సోమవారం నగరం లోని ఉపాధ్యాయ భవన్‌లో ఓపెన్ స్కూల్ ఆఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లతో డీఈఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. ఓపెన్ స్కూల్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి జరుగుతాయన్నారు. ఈ పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 18 సెంటర్లను ఎంపిక చేశామని, మొత్తం 4037 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి వస్తారని, విద్యార్థులను మొదట్లోనే తనిఖీ చేసి లోపలికి పంపించాలన్నారు. ఏ ఒక్కరి వద్ద సెల్‌ఫోన్ ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏసి గోవిందునాయక్, ఓపెన్ స్కూల్ సిబ్బంది, సిఎస్, డిఓలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఇఓ సాయిరాం

స్పందన పిటీషనర్ల సమస్యలను చట్ట పరిధిలో ప్రాపర్‌గా పరిష్కారం చూపండి - జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం న్యూటౌన్, మార్చి 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి సోమవారం స్పందన కార్యక్రమంలో 141 పిటీషన్లను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రజలు తమ బాధలు, సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకుని పిటీషన్లు అందజేశారు. ప్రతి పిటీషనర్‌తో జిల్లా ఎస్ప

04ATP27_04ATP27.qxd 27-03-2023 PM 11:10 Page 1

ఆడ పడుచులకు వైఎస్ఆర్ అండ

- 3వ విడత ఆసరా చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

బొమ్మనహాళ్, మార్చి 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం 3వ విడత వైఎస్ఆర్ చెక్కును ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ద్వాక్రా మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మండలంకు 5.32కోట్లు మంజూరు అయినట్లు వారు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో మహిళా సంఘాలకు ఈ స్థాయిలో నిధులు ఇచ్చి మహిళలను ఆదుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రతిపక్షాలు చెబుతున్న కళ్లిబొల్లి మాటలను నమ్మవద్దని వైఎస్ఆర్‌సిపి మహిళా సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా అమ్మఒడి, చేయూత, ఆసరా మరెన్నో సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. ఎంతో మంది నిరుపేదలకు ఆసరా డబ్బు అత్యవసరానికి పనికి వస్తున్నాయని, ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి ఆపకుండా నెరవేర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని 2019 ఎన్నికల నాటికి పొదుపు సంఘాల మహిళల పేరిట ఉండే రుణాలు మొత్తం నాలుగు దశల్లో నేరుగా వారి చేతికి అందిస్తానని పాదయాత్రలో ఇచ్చిన మాటను అమలు చేస్తున్నారని మహిళలకు గుర్తు చేశారు. ద్వాక్రా సంఘాల మహిళలు, ప్రభు త్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి పూల వర్షం కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపిపి యు.పద్మ, జడ్పిటిసి ఎల్.నీలవేణి, వైస్ ఎంపిపిలు రమేష్, నాగరత్నమ్మ, మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, రాయదుర్గం మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ భోజరాజు నాయక్, సర్పంచు వన్నమ్మ, ఏరియా కోఆర్డినేటర్ బి.గంగాధర్, ఏపిఎం సురేఖ, తహశీల్దారు శ్రీనివాసులు, ఎంపిడిఓ శకీలాబేగం, సీనియర్ అసిస్టెంట్ కె.వెంకటేషులు, వైఎస్ఆర్ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచులు యోగేశ్వర్‌రెడ్డి, పరమేశ్వర, కృష్ణ, తిప్పేస్వామి, ముక్కన్న, గాదిలింగ, శకుంతలమ్మ, తిమ్మక్క, నాయకులు తిమ్మప్ప, జయరామిరెడ్డి, బొమ్మన హళ్‌నాయుడు, దర్గాహొన్నూరు రామకృష్ణ, కోటేశ్వర్‌రెడ్డి, ఉద్దేహాళ్ వన్నూరుస్వామి, దేవన్న, దివాకర్, వారితోపాటు ఎంపిటిసి మెంబర్లు, సర్పంచులు, ద్వాక్రా మహిళా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ద్వాక్రా మహిళలకు చెక్కును అందిస్తున్న ప్రభుత్వ విప్

హాజరైన ద్వాక్రా మహిళలు

మహిళా సాధికారతతోనే దేశ పురోగతి సాధ్యం

- వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, మార్చి 27 ప్రభాతవార్త

మహిళా సాధికారతతోనే దేశ పురోగతి సాధ్యమని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కదిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో మున్సిపాలిటీ పరిధిలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు వైఎస్ఆర్ ఆసరా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల్లోని అక్కా చెల్లెమ్మలకు బ్యాంకుల్లోని రుణాలనుకు సంబంధించి వడ్డీని నాలుగు వాయిదాల్లో తాము నేరుగా చెల్లిస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టే క్రమంలో 3వ విడత వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కదిరి మున్సిపల్ పరిధిలోని 953 స్వయం సహాయక సంఘాలకు రూ.5.91 కోట్ల రూపాయలను అక్కా చెల్లెమ్మల ఖాతాల్లో జమా చేయడం జరిగిందన్నారు. కరోనా వంటి మహమ్మారి వల్ల రెండు సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి లోటు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. ఆసరా పథకంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలు, ఆర్థిక పురోగతికి దోహదం పడుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉండాలన్నదే జగనన్న లక్ష్యం అన్నారు. భవిష్యత్తులో కూడా మీ అండదండలు ఉండాలని 2024 ఎన్నికల్లో మీ అభిమానాన్ని జగనన్నపై చూపాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పరికి నజి మున్సీ సాహిద్, వైస్ చైర్మన్లు గంగాదేవి, రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు రంగారెడ్డి, ఖాసిం, జీలాన్, హోంప్రకాష్, బండారు మురళీ, వివిధ శాఖల చైర్మన్లు, మెప్మా సిబ్బంది స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

సమావేశానికి హాజరైన మహిళా సంఘ సభ్యులు

అనంతపురం రేంజ్ డిఐజి ఎస్పీలతో కాన్ఫరెన్స్

- పలు విషయాలపై చర్చ.. పలు సూచనలు, సలహాలు

అనంతపురం క్రైం, మార్చి 27 ప్రభాతవార్త

అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ అనంతపురం, శ్రీ సత్యసాయి, తిరుపతి, చిత్తూరు జిల్లాల పోలీసు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు ఎన్‌డిపిఎస్, డ్రగ్స్ కేసులపై సమీక్ష చేశారు. ఈ కేసుల్లో తయారీ, సరఫరా, విక్రయం, కొనుగోలు వరకు సంబంధమున్న అందరిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. యన్‌డిపిఎస్ కేసుల్లో పలు రకాల నిందితులు ఉంటారు. (అఫెండర్స్, పెడ్లర్స్ కంజ్యూ మర్స్) ఇందులో కీలక నిందితులు ఎక్కడో ఉంటూ అమ్మేవారు. ఎక్కడో గంజాయి పండించి అమ్మేవారు, సరుకు రిసీవ్ చేసుకున్న వారు, ఎక్కడో ఉండి సరుకు బుక్ చేసుకునేవారు, ట్రాన్స్ పోర్టు చేసిన వారితో పాటు లోకల్ పెడ్లర్స్ (గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు అక్రమంగా లోకల్‌గా అమ్మేవారు) కూడా నిందితులుగా చేర్చాలి. కమర్షియల్ క్వాంటిటీ కేసుల్లో (20 కిలోల కంటే ఎక్కువ మోతాదులో ఉన్న గంజాయి) లోకల్ పెడ్లర్స్‌ను గుర్తించాలి. వీరికున్న కీలక నిందితులను లింకు చేయాలి, గంజాయిని వినియోగించే వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలి, తరచూ మూడు అంతకంటే యన్‌డిపిఎస్ కేసుల్లో నిందితులుగా ఉంటే అలాంటి వారిపై పిడి యాక్టు పెట్టాలి, ముఖ్య పట్టణాల్లో గంజాయి, తదితర మత్తు పదార్థాలు అనర్థాలపై హోర్డింగ్స్ పెట్టాలి, కళాశాలలకు వెళ్లి మత్తు పదార్థాలు -అనర్థాలపై కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన చేయాలన్నారు. అదే విధంగా తల్లిదండ్రులు పిల్లలపై నిఘా వేసి మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. ఎన్‌డి పిఎస్ కేసుల్లో బాగా పని చేసిన వారికి రివార్డులు అందజేస్తామన్నారు. చెక్ పోస్టులు, ప్రత్యేక దాడులు నిర్వహించి ఎన్‌డిపిఎస్ కట్టడికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో రేంజ్ పరిధిలోని ఎస్పీలు డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి, రాహుల్‌దేవ్ సింగ్, రిషాంత్‌రెడ్డి రేంజ్ పరిధిలో నాలుగు జిల్లాల అదనపు ఎస్పీలు శ్రీ సత్యసాయి, తిరుపతి జిల్లాల ఎస్డీపిఓలు, నాలుగు జిల్లాల డిసిఆర్బి సిఐలు, తిరుపతి, చిత్తూరు జిల్లాల సెబ్ అధికారులు పాల్గొన్నారు.

అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలపై చర్యల వేదికను పంపండి - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త బ్యూరో

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలపై చర్యల నివేదికను వెంటనే పంపాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో సోమ వారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం అన్ని శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో 363 అర్జీలను ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ స్వీకరించారు. జాయింట్ కలెక్టర్‌తోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, డీఆర్ఓ గాయత్రిదేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, ఆర్డిఓ మధు సూధన్, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన 2708 సమస్యలకు 34 శాఖలకు సంబంధించిన అధికారులు వెంటనే ఆ సమస్యలపై తీసుకున్న చర్యల గురించి నివేదికను సిపిఓకు పంపాలన్నారు. అందుకు సంబంధించి శాఖల వారీగా గుర్తించిన సమస్యలను జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో సిపిఓ పంపారన్నారు. అందులో అత్యధికంగా ఆర్‌డబ్ల్యూఎస్ 444, ఐసిడిఎస్ 396, డిపిఓ 383, పంచాయితీరాజ్ 341, డిఇఓ 209, డిఎంహెచ్‌ఓ 173, అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ 165, జడ్పి సీఈఓ 147, పశు సంవర్ధక శాఖ 82, వ్యవసాయ శాఖ 66, ఆర్ఎం, ఆర్‌టిసి 55 సమస్యలు ఉన్నాయన్నారు. తక్కువ సమస్యలు గుర్తించి శాఖలు కూడా వారు తీసుకున్న చర్యలు నివేదికను సిపిఓకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ రఘునంధన్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ వీరబ్బాయి, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్

అనంతపురం సిటీ, మార్చి 27 ప్రభాతవార్త

నగరంలోని నూరాని మసీదులలో సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారాన్ని అందిస్తానని జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్ పేర్కొన్నారు. నూరాని మసీదు నూతన ఈఓగా నియమితులైన హుస్సేన్ సాబ్‌తో కలిసి సోమవారం ఆయన మసీదులను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జామియా, ఈద్గా, నూరాని మసీదు లకు ముతవల్లిలుగా వ్యవహరించిన షఫివుల్లా ఖాన్, ఆయన తనయుడు షకీల్ షఫిలను రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. వారి స్థానంలో నియమితులైన హుస్సేన్ సాబ్‌కు జిల్లా వక్ఫ్‌బోర్డు తరుపున తనవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన ఇఓగా నియమితులైన హుస్సేన్‌సాబ్ మాట్లాడుతూ.. తనకు గొప్ప అవకాశం కల్పించిన అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు మైనార్టీలు పాల్గొన్నారు.

నూతన ఇఓతో మాట్లాడుతున్న జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్

చెత్తపన్ను రద్దు చేసి సెంట్రల్ పార్కు స్థలం రక్షించి పాతూరు షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలి - సిపిఎం నగర కమిటి ఆధ్వర్యంలో ధర్నా

అనంతపురం మార్చి 27 ప్రభాతవార్త

చెత్త పన్ను వసూలు రద్దు చేసి, సెంట్రల్ పార్కు స్థలాన్ని పరిరక్షించి, శిథిలావస్థకు చేరుకున్న పాతూరు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను తొలగించి నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని సిపిఎం ఒకటవ నగర కమిటి డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం ఆవరణంలో ఆ కమిటి కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ సెంట్రల్ పార్కు స్థలాన్ని త్వరితగతిన సర్వే నిర్వహించి ప్రజలకు అనువుగా పార్కును ఏర్పాటు చేయాలన్నారు. అలాగే టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగంలో అవినీతి తారా స్థాయికి చేరుకుందని, ఈ విభాగాలపై నిరంతరం అవినీతి ఆరోపణలు వస్తున్నాయని, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి ప్రక్షాళన చేయాలన్నారు. అదేవిధంగా పాతూరు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ శిథిలావస్థకు చేరుకుందని, ఏదేని ప్రమాదం జరిగి ప్రాణనష్టం వాటిల్లుతుందని, తక్షణం ఆ కాంప్లెక్స్‌ను తొలగించి నూతన కాంప్లెక్స్ నిర్మించాలని, ఇంజనీరింగ్ నిపుణులు ఆ కాంప్లెక్స్ వినియోగంచుకూడదని నివేదిక అందజేసి దాదాపు రెండేళ్లు అవుతున్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన నిలదీశారు. లేకుంటే వర్షాకాలంలో కూలిపోయి ప్రాణాలు పోయే పరిస్థితి వుంటుందన్నారు. అదేవిధంగా గత ఏడాది వర్షాలకు నగరంలో పాడై పోయిన మురికికాల్వలు, రోడ్లు, కల్వర్టులు పునరుద్ధరించాలన్నారు. నగరంలో కుక్కలు బెడద ఎక్కువుగా వుందని, వాటిని సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లి సంరక్షించాలని లేకుంటే కౌన్సిల్‌ను ముట్టడిస్తామని నినాదాలు చేశారు. దీంతో పోలీసులు కౌన్సిల్ సమావేశపు హాలులోకి వచ్చి ఆందోళన కారుల నిరసనపై అధికారులకు తెలియజేయడంతో కౌన్సిల్ సమావేశం నుంచి నగర డిప్యూటి మేయర్ కొగటం విజయభాస్కర్ రెడ్డి ఆందోలనకారుల వద్దకు చేరుకుని మీరు చేస్తున్న డిమాండ్లు న్యాయబద్ధమైనవని వాటిని కౌన్సిల్‌లో చర్చించి తప్పక పరిష్కరిస్తామని హామి ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు వెంకటనారాయణ, ప్రకాష్, మసూదు, బాబు, వలీ, ప్రసాదు, ఎన్టీర్ శీనా, రాజు, కెవిపిఎస్ వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, రజవృత్తిదారుల సంఘం నాయకులు నాగ భూషణం, శివరుద్ర, మల్లు, ఇస్మాయిల్, నాగరాజు, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నగరనేత రామిరెడ్డి

వైసిపి పాలనలో వేగంగా నగరాభివృద్ధి -మేయర్ వసీం

- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఫోటో ఎగ్జిబిషన్

అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి కృషితో నగరంలో మూడన్నరేళ్ల పాలనలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ ఆవరణంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ఎంతో ఆకర్షణీయంగా నిలించింది. ఈ ఎగ్జిబిషన్‌ను మేయర్‌తో పాటు డిప్యూటి మేయర్ వాసంతిసాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ రమణా రెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం నగరంలో మూడన్నరేళ్లుగా చేపట్టిన అభివృద్ధి పనులపై ఆయా విభాగాలు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఎక్కడెక్కడ నగరంలో ఎంత నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేసిన వివరాలను సైతం సంబంధిత అధికారులు తెలియ జేస్తూ ఫోటోల ను ప్రదర్శించారు. నగరం లో దాదాపు రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మేయర్ తెలియజేశారు.

ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న మేయర్, డిప్యూటి మేయర్లు

భారీ కాన్వాయర్‌తో యువ గళం పాదయాత్రకు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, మార్చి 27 ప్రభాతవార్త

నారా లోకేష్ యువగళం పాదయాత్రకు అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి భారీ కాన్వాయ్‌తో వెళ్లారు. సోమవారం పెనుకొండ నియోజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర కొనసాగుతోంది. గోరంట్ల విడిది కేంద్రంలో నారా లోకేష్‌తో వైకుంఠం ప్రభాకర్‌చౌదరి సమావేశమయ్యారు. వైసీపీ నాలుగు సంవత్సరాల కాలంలో నగరంలో ఎటువంటి అభివృద్ధి లేదని, మన ప్రభుత్వంలోనే అనంత అభివృద్ధి జరిగిందని ఈ సందర్భంగా లోకేష్‌తో పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన టిడిపి అధికారులు

నేటి నుంచి వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు - కమిషనర్ రమణారెడ్డి

అనంతపురం, మార్చి 27 ప్రభాతవార్త

.ప్రభుత్వం స్వయం సహాయక సభ్యులకు అందజేస్తున్న వైఎస్ఆర్ ఆసరా గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకుని మహిళలు స్వశక్తితో జీవనం పెంపొందించుకోవడానికి నేటి నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు ఆయా ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సభ్యులందరూ హాజరు కావాలని నగరపాలకసంస్థ కమిషనర్ రమణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సమావేశాలకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, ఎంపి తలారి రంగయ్య, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతో పాటు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు హాజరౌతారన్నారు. ఈ సదస్సు మంగళ వారం, బుధవారం, శుక్రవారాల్లో గుత్తిరోడ్డులోని విద్యుత్ కళాభారతి భవన్‌లో ఆయా పరిధిలోని సచివాలయాల సభ్యులతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే వచ్చే నెల 1న రామ్‌నగర్‌లోని రాయల్ ఫంక్షన్ హాలులో, 2న తపోవనంలోని వి.వి.ఆర్. ఫంక్షన్ హాలులో ఆయా సచివాలయాల పరిధి లోని మహిళలకు సదస్సులు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

వైసీపీ నాయకుల్లారా.. నోరు అదుపులో పెట్టుకోండి

- విలేకర్ల సమావేశంలో టీడీపీ నాయకుల ధ్వజం

నల్లమాడ మార్చి 27 ప్రభాతవార్త,

వైఎస్సార్‌సీపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని మండల టీడీపీ నాయకులు హితవు పలికారు. సోమవారం మండల కన్వీనర్ మైలేశంకర నివాస గృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాజీ ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, మైనార్టీ నాయకులు సలాంఖాన్ పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి హాయాంలో పుట్టపర్తి నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని వైసీపీ నాయకులు మిడిమిడి జ్ఞానంతో మాట్లాడడం హాస్యస్పదమన్నారు. పల్లెరఘునారెడ్డి హాయాంలో గ్రామాలో వేలకోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, తాగునీటీ ట్యాంకులు, పైపులైన్లతో పాటు నియోజకవర్గం వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారని వారు తెలిపారు. అలాగే ప్రతి మండలంలో షాదీమహల్‌లు నిర్మించిన ఘనత పల్లె రఘునాథరెడ్డికే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక నల్లమాడ, పుట్టపర్తి రహదారిలో పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం అంటూ అప్పట్లో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఎంతో హంగామా చేశారని మూడే ళ్లు పూర్తి అయినా పాలిటెక్నిక్ కళాశాల ఊసే ఎత్తకపోవడంలో ఆంతర్య మేమిటని వారు ప్రశ్నించారు. ఇంతకు మండలానికి పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయ్యిందా లేదా అనే విషయం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రజలకు తెలపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే మార్కెట్ యార్డు కోసం అరవాండ్లపల్లితాంగా సమీపానా భూమి చదును చేసినా ఇంతవరకు ఏలాంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. టీడీపీ హాయాంలో హంద్రీ నావా 90శాతం పనులు పూర్తి చేసి నియోజకవర్గంలో బుక్కపట్నం, మారాల, తదిరత చెరువులను నింపారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా 10శాతం పనులు పూర్తి చేయకపోగా నియోజ కవర్గంలో 193చెరువులు నింపుతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో యువగళం పాదయాత్రకు వచ్చిన ప్రభంజనాన్ని చూసి తట్టుకోలేక వైఎస్సార్‌సీపీ అధిష్టానం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి అక్షింతలు వేయడంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డిపై మతిభ్రమించి అసభ్యపదజాలంతో మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. పల్లెరఘునా థరెడ్డిపై వైసీపీ నాయకులు అనుచిత వ్యాక్యలు చేస్తే తగిన రీతిలో సమాధానం చెపుతామని వారు హెచ్చరించారు. జగన్‌మోహన్‌రెడ్డి హావాతో మెదటసారీ ఎమ్మెల్యే అయిన దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నేల విడిచి గాలిలో తేలియాడుతూ గాలి మాటలు మాట్లా డుతున్నాడని,గాలిమాటలు వదిలేసి వాస్తవంలోకి రావాలని హితవు పలికారు. ప్రజలు మిమ్మల్ని ఇంటికి పంపిచే టైందగ్గర పడిందని, మీరు ఎన్నీ తప్పుడు ఆరోపణలు చేసినా పల్లెరఘునాథరెడ్డిపై ప్రజల్లో అభిమానాన్ని వేరు చేయలేరని,ఇకనైనా తప్పుడు అరోపణలు మానుకొని ప్రజలకు సేవ చయడంపై అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బాబావలి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అలరించిన వైఎస్ఆర్ ఆసరా స్టాల్స్

యాడికి, మార్చి 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణమండపంలో సోమవారం ఎంపిడిఓ వెంకటేష్, ఎంపిపి బొంబాయి ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా సంఘాలు, సభ్యులు బాంకు రుణాలతో వివిధ చేతివృత్తులు, కుటీం పరిశ్రమలు, చిన్నపాటి వ్యాపారులు, తదితర వాటితోపే విధంగా తాము ఆర్థికంగా వృద్ధి చెంది తమ కుటుంబాలకు ఇతోధికంగా సహాయ పడుతున్నామని పలువురు సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రుణాలు పొందిన పలువురు సంఘం సభ్యులు నిర్వహించిన స్టాల్స్ విశేషంగా ఆకటుకున్నాయి. ఇందులో భాగంగా కళాకృతులు, కూరగాయలు, పలు రకాల పండ్లు, పట్టుచీరలు, సెంటు సీసాలు, తదితర స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే స్టాళ్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుంటూ ఈ చిన్నపాటి వ్యాపారాలతో వారు ఎలా లబ్ది పొందుతున్నారో తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొంబాయి రమేష్‌నాయుడు, మాజీ జెడ్‌పిటిసి వెంకట రామిరెడ్డి, బాల రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, సర్పంచు పండు అనురాధ, ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, తహశీల్దార్ అలౌగ్జాండర్, వైస్ ఎంపిపి హసీ నాబేగం, చెన్నప్ప, ఐకెపి ఎపిఎం చంద్రశేఖర్, ఎంపిటిసిలు నాగరాజు, రామ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

పెనుకొండ నియోజకవర్గం పరిధిలోని గోరంట్ల మండలంలో యువ నేత నారా లోకేష్ పాదయాత్ర దృశ్య మాలిక. చిత్రంలో మాజీ ఎంఎల్‌ఏ బి.కె.పార్థసారథి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, టిడిపి నాయకురాలు సవితమ్మ తదితరులు